జనరల్
GENERAL

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం
9 జనవరి
2025





# వైకుంఠ ఏకాదశి కోసం యాదగిరిగుట్ట ముస్తాబు

**10న ఉ. 5:15 గంటలకు ఉత్తర ద్వార దర్శనమివ్వనున్న నారసింహుడు**

**10 నుండి 15 వరకు అధ్యయనోత్సవాలు**



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** ఈ నెల 10న వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) పర్వదినం సందర్భంగా.. లక్ష్మీనరసింహస్వామి వైకుంఠ ద్వార దర్శనానికి యాదగిరిగుట్ట ఆలయం ముస్తాబవుతోంది. బుధవారం ఒక ప్రకటన ద్వారా ఆలయ ఈవో భాస్కర్ రావు వెల్లడించిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్టలో 10న ఉదయం 5:15 గంటలకు లక్ష్మీసమేత నారసింహుడు భక్తులకు ఉత్తర ద్వారం గుండా దర్శనమివ్వనున్నారు. ఆలయ ఉత్తర రాజగోపురం నుండి గరుడ వాహనంపై స్వామివారిని వెలుపలకు తీసుకువచ్చి ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక వేదికపై అధిష్టింపజేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఇందుకోసం ఆలయ ఆఫీసర్లు ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. ఉత్తర ద్వారం ఎదురుగా స్పెషల్ బారికేడ్లు, గ్రిల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. పలువురు వీఐపీలు, ఉన్నతాధికారులు రానున్న నేపథ్యంలో.. సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతదూరం నుంచైనా ఉత్తర ద్వారం నుండి స్వామివారు భక్తులకు స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపడుతున్నారు.

**10 నుండి అధ్యయనోత్సవాలు షురూ**

యాదగిరిగుట్టలో 10న శుక్రవారం ఉదయం వైకుంఠ ఏకాదశి సంబరాలు ముగియగానే.. సాయంత్రం మరో వేడుకకు ఆలయ అర్చకులు శ్రీకారం చుట్టనున్నారు. ఆలయంలో 10 నుండి 15 వరకు ఆరు రోజుల పాటు అధ్యయనోత్సవాలు నిర్వహించనున్నారు.



అధ్యయనోత్సవాల ను పురస్కరించుకుని ఆరు రోజుల పాటు ఆర్జిత సేవలు తాత్కాలికంగా రద్దు చేశారు. ఆరు రోజుల పాటు అలయంలో నిత్యం నిర్వహించే సుదర్శన నారసింహ హెూమం, నిత్య, శాశ్వత, మొక్కు కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు కైంకర్యాలు రద్దు చేశారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పలు అవతారాల్లో స్వామివారి అలంకార సేవలు నిర్వహించనున్నారు.

## అక్షర ఆధ్వర్యంలో మాదారం పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ బహూకరణ



**శాలిగౌరారం (నకిరేకల్ ) :** నకిరేకల్ అక్షర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ దాత రేపాల మదన్ మోహన్ గారి సహకారంతో శాలిగౌరారం మండలం మాదారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల కోసం రూ10 వేలు విలువ చేసే స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్షర స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ చైర్మన్ రేపాల సతీష్ పాఠశాల ఉపాధ్యాయులు పున్న శ్రీనివాస్ దేవులపల్లి రామ్మూర్తి మహబూబ్ తదితరులు పాల్గొన్నారు .. ఈ ఏడాది నుండి అక్షర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండర్ చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు

## మనోహర్ కు ఫోటోగ్రఫీలో మరో జాతీయ అవార్డు



**నకిరేకల్ ::** హుస్సేన్ ఖాన్ సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ ఒడిస్సా బోండాస్ జనవరి 5, 6 రెండు రోజులు జరిగిన వర్క్ షాప్ లో మనోహర్ కు జాతీయ స్థాయి అవార్డ్ లభించింది వివిధ రాష్ట్రాల నుండి ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది అంతరించిపోతున్న గిరిజన జాతి బోండా తెగను వారి యొక్క సాంప్రదాయ వేషధారణ నృత్యాలు జీవనశైలి పై ఒడిశా రాష్ట్రం పరిసర ప్రాంతాలలో ఫోటో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ ఫోటో వర్క్ షాప్ హుస్సేన్ ఖాన్ ఏర్పాటు చేశారు ఆయనతోపాటు ఏఆర్పిఎస్ ఎఫ్ఆర్పిఎస్ ఏఎఫ్ఐపి ఎఫ్ఐపి మెంబర్స్ వివిధ రాష్ట్రాల నుండి ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఫోటో జర్నలిస్టు ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు ప్రధానాంచేశారు

## తక్కళ్లపహాడ్ లో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలు ప్రారంభం



శాలిగౌరారం జనవరి 8 : శాలిగౌరారం మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలను జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసి తీరుపారి మల్లేష్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని, ఐకమత్యం ను పెంపొడిస్తాయానన్నారు.మొదటి బహుమతి 20 వేలు,రెండవ బహుమతి 15 వేలు,మూడవ బహుమతి 8 వేలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భీమనబోయిన శంకర్, ఉపేందర్,శ్రీశైలం పాల్గొన్నారు

## స్వర్ణతాపడానికి 10 తులాల బంగారం విరాళం

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి గర్భగుడిపై ఉన్న దివ్యవిమాన గోపురానికి ఏర్పాటు చేసే స్వర్ణతాపడం కోసం దాతల నుండి విరాళాలు వెల్లువగా వస్తున్నాయి. ఇందులో భాగంగా తమిళనాడు చెన్నైకి చెందిన జీఆర్టీ గ్రూప్ చైర్మన్ రాజేంద్రన్ 10 తులాల బంగారాన్ని బంగారు తాపడం కోసం ఆలయానికి విరాళంగా ఇచ్చారు. బుధవారం ఇట్టి బంగారాన్ని జీఆర్టీ గ్రూప్ ప్రతినిధులు బుధవారం ఆలయ ఈవో భాస్కర్ రావుకు అందజేశారు. అనంతరం ప్రధానాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## గుట్ట పాలిటెక్నిక్ హాస్టల్ విద్యార్థులకు నీళ్ల చారు... ఉడుకని అన్నం !!

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్**





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ లో హాస్టల్ విద్యార్థులకు నీళ్ల చారు, ఉడుకని అన్నంతో భోజనం పెడుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆరోపించారు. యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న స్టూడెంట్ మేనేజ్డ్ హాస్టల్ ను స్థానిక బీజేపీ నాయకులతో కలిసి వారు సందర్శించారు. హాస్టల్ లో విద్యార్థులకు పెడుతున్న భోజనం, టాయిలెట్స్ ను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హాస్టల్ వార్డెన్, కాంట్రాక్టర్ కుమ్మక్కై విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం పెడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఒక్కో హాస్టల్ విద్యార్థి నెలకు రూ.2700 మనీ పే చేస్తున్నా క్వాలిటీ ఫుడ్ ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. హాస్టల్ లో మొత్తం 92 మంది విద్యార్థులు ఉండగా.. ఒక్కో విద్యార్థి నుండి రూ.2700 ల చొప్పున నెలకు మొత్తం రూ.2,48,400 వసూలు చేస్తున్నారని తెలిపారు. ఓవైపు భోజనం కోసం విద్యార్థులు డబ్బులు చెల్లిస్తుండడం, మరోవైపు ప్రభుత్వమే ఉచితంగా బియ్యం సరఫరా చేస్తున్నా నాణ్యమైన ఫుడ్ పెట్టడం లేదని మండిపడ్డారు. అలాగే హాస్టల్ లో విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు సైతం సరిగా లేవని, హాస్టల్ లో నీట్ నెస్ అసలే లేదన్నారు. భోజనం, మెయింటెనెన్స్ కలిపి విద్యార్థులు నుండి ప్రతినెలా రూ.2700 చెల్లిస్తున్నా క్వాలిటీ ఫుడ్ పెట్టకపోవడం సహించరానిదన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న హాస్టల్ వార్డెన్, కాంట్రాక్టర్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బోడ బుచ్చిబాబు, ఉపాధ్యక్షుడు వాల్మీకి అజయ్, నాయకులు పలుగుల సురేష్, సుధాగాని శివ, శివరాత్రి శ్రీశైలం, సందె ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## టీటీడీ లైజన్ ఆఫీసర్ నియామకాన్ని రద్దు చేయండి

**రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎండోమెంట్ కమిషనర్‌కు వినతిపత్రమిచ్చిన బీఆర్ఎస్ నాయకులు**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తరఫున తిరుమల తిరుపతి దేవస్థానంలో లైసన్ ఆఫీసర్ పోస్టును క్రియేట్ చేస్తూ విడుదల చేసిన జీవోను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని యాదగిరిగుట్ట బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం యాదగిరిగుట్ట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ లో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కాంట్రాక్ట్ ప్రాతిపదికన టీటీడీ ఆఫీసర్ ఆన్- స్పెషల్ డ్యూటీ(లైజన్ ఆఫీసర్)గా నియమించిన సి. గణేష్ కుమార్ కు యాదగిరిగుట్ట దేవస్థాన నిధుల నుండి వేతనం ఇవ్వాలని ప్రభుత్వం జీవో రిలీజ్ చేయడం సరైంది కాదన్నారు. టీటీడీ లైజన్ ఆఫీసర్ కు రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల రూ. లక్ష ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పదనుకుంటే ప్రభుత్వమే లైజన్ ఆఫీసర్ కు జీతం చెల్లించాలే తప్ప దేవస్థానంపై భారం మోపడం కరెక్ట్ కాదన్నారు. టీటీడీ లైజన్ ఆఫీసర్ కు యాదగిరిగుట్ట దేవస్థానం నుండి జీతం ఇవ్వాలని దేవాదాయ శాఖ కమీషనర్ నుండి ఇచ్చిన ఆర్డర్ కాఫీని వెంటనే ఉపసహరించుకొవాలని డిమాండ్ చేశారు. భక్తుల కానుకల ద్వారా ఆలయానికి సమకూరిన ఆదాయం కావచ్చు, ఆలయ ఆస్తులు కావచ్చు.. తిరిగి భక్తులకే చెందాలే తప్ప ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్యతో పాటు ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, చోల్లేరు మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బీసీ విభాగం మండల అధ్యక్షుడు కవిడే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ గోపీ నాయక్ సస్పెన్షన్

**నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేశాడని నిర్ధారణ కావడంతో వేటు**

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు ఆధారంగా విచారణ**





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ గోపీ నాయక్ పై సస్పెన్షన్ వేటు పడింది. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేశాడని నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేశామని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ అరికోట్ల రవి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. యాదాద్రి జిల్లా కొలనుపాక రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 472, 473లోని ఓ వెంచర్ లో 154 ప్లాట్లకు సంబంధించి రూల్స్ కు విరుద్ధంగా ఎస్ఆర్ గోపీ నాయక్ రిజిస్ట్రేషన్లు చేశారని మంగళవారం కమిషనర్ కు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ రవి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ మధుసూదన్ రెడ్డి, ఆడిట్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్ బృందం.. బుధవారం యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. ఈ విచారణలో 2024 డిసెంబర్ 21, 22, 23 తేదీల్లో సబ్ రిజిస్ట్రార్ గోపీ నాయక్ నిబంధనలు ఉల్లంఘించి 154 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. సెక్షన్ 257 నిబంధనలకు విరుద్ధంగా నాన్ లేఅవుట్ కింది 154 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశారని విచారణ బృందం నిర్ధారించి కమిషనర్ కు రిపోర్ట్ చేశారు. విచారణ బృందం సమర్పించిన నివేదిక ఆధారంగా రూల్స్ బ్రేక్ చేసి రిజిస్ట్రేషన్లు చేసిన సబ్ రిజిస్ట్రార్ గోపీ నాయక్ పై కమిషనర్ సస్పెన్షన్ వేటు వేశారని డీఆర్ రవి వెల్లడించారు. అదేవిధంగా తదుపరి రిజిస్ట్రేషన్ ట్రాన్సాక్షన్స్ జరగకుండా 154 ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లను ప్రొహిబిట్ లిస్ట్ లో పెట్టామని తెలిపారు.

## సమస్య పరిష్కారం కోసం ఏ ఎమ్మెల్యేను సంప్రదించలేదు

**రియల్టర్లు జంగయ్య, సంతోష్ లోయా , శైలేష్ రెడ్డి**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదాద్రి జిల్లా కొలనుపాకలోని తమ భూసమస్య పరిష్కారం గురించి తాము ఏ ఎమ్మెల్యేను, ఏ ప్రజాప్రతినిధి కలవలేదని రియల్టర్లు జంగయ్య, సంతోష్ లోయా, శైలేష్ రెడ్డి స్పష్టం చేశారు. యాదగిరిగుట్టలోని సన్నిధి హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తమ భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని ఓ ఎమ్మెల్యేను కలిశామని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని క్లారిటీ ఇచ్చారు. తమ రియల్ ఎస్టేట్ కంపెనీకి చెందిన భాగస్వాముల మధ్య ఏర్పడిన కమ్యూనికేషన్ గ్యాప్, ఇంటర్నల్ ఇష్యూల కారణంగా ఇలాంటి ప్రచారానికి తెరలేచిందే తప్ప.. తాము ఏ ఎమ్మెల్యేను కలవలేదని స్పష్టం చేశారు. తామంటే గిట్టని రియల్ ఎస్టేట్ ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారమే తప్ప ఎలాంటి వాస్తవం లేదన్నారు. తమ మధ్య ఏర్పడిన ఇంటర్నల్ ఇష్యూలను తామే పరిష్కరించుకుంటామని, ఎవరినీ ఇన్వాల్వ్ చేయాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు.

